కళాంజలి క్రియేషన్సికి రెండు అవార్డులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అనంతపురం లో జరిగిన 6వ జాతీయ షార్ట్ ఫిలిమ్స్ పోటీలలో కళాంజలి క్రియేషన్స్ వారి పండుటాకులు షార్ట్ ఫిల్మ్ కు జ్యూరీ అవార్డు వచ్చింది కళాంజలి అనంత్ కథ - స్క్రీన్ ప్లే - దర్శకత్వం వహించగా, దువ్వూరు బెనిర్జీ, ధనుంజయ, పార్వతీశ్వం, లహరి, కేకేఆర్ మూర్తి, ప్రసన్న ఆంజనేయులు, డాక్టర్ చెన్న కేశవ నటించారు, కెమెరా: కిస్టోఫర్, సంగీతం : సంగీత్, చైతన్య. .కామెడీ స్కిట్స్ పోటీలలో కళాంజలి క్రియేషన్స్ఏటీఎం స్కిట్ కి ఉత్తమ హాస్య అవార్డు లభించింది ఇందులో దువ్వూరు బెనర్జీ,దోర్నాల హరిబాబు, జయచంద్ర నాటించగ కాన్సెప్ట్ -డైరెక్షన్: కళాంజలి అనంత్. పై రెండు అవార్డులతో కళాంజలి సంస్థకు మరింత బాధ్యత పెంచేయని మరి నీ కొత్త తరహా షార్ట్ ఫిలిం లను స్కిట్లను తయారు చేసేందుకు మా సంస్థ సిద్ధమవుతుందని నిర్వాహకులు అనంత్ తెలిపారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 15, ఫిబ్రవరి 2024 4 పేజీలు

అమ్మ ఒడి, జగనన్న కాలనీలు, టిడ్కో గృహాలు ఎన్నో పథకాలు

టిడ్కో ఇళ్ళ సముదాయాలను ప్రారంభించిన మంత్రి ఆది మూలపు సురేష్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని మున్సిపల్ శాఖ మంత్రి ఆది మూలపు సురేష్ పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోనీ 6 ప్రాంతాలలో 900 కోట్ల రూపాయలతో నిర్మించిన 15552 టిడ్కోఇళ్ళ సముదాయాలను అల్లిపురంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ,నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ స్రవంతి లతో కలిసి మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంబించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మున్సిపల్ శాఖ మంత్రి ఆది మూలపు సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని పథకాలు మహిళల పేరిట ఇస్తూ మహిళా పక్షపాతిగా మారారన్నారు. అమ్మ ఒడి, జగనన్న కాలనీలు, టిడ్కో గృహాలు ఇలా ఎన్నో పథకాలు మహిళలకు అందించడం జరిగిందన్నారు. అన్ని హంగులతో ఈ గృహాల్లో వసతులు కల్పించడం జరిగిందన్నారు. జగనన్న నగర్ రాబోయే రోజుల్లో ఇంకా మరింత అభివృద్ధి చెందే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసిన పట్టించుకోకుండా పేదలకు టిడ్కో గృహాలు రిజిస్ట్రేషన్ చేసి అందించడం జరిగిందన్నారు. 100 కోట్లు రాయితీతో అందించడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాద యాత్ర లో పేదల కష్టాలు తెలుసుకొని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. అద్దె ఇల్లుల ఇబ్బందులు తొలిగిపోయే విధంగా, పేదలకు రాష్ట్రంలో 30 లక్షల వరకు ఇవ్వడం జరిగిందన్నారు. జగనన్న నగర్‌లో అవసరమైన పోలీస్

2

వైసీపీతోనే రాజకీయ పయనం..పార్టీ మారే ఆలోచనే లేదు

సీఎం జగన్ నిర్ణయం మేరకే ఎక్కడి నుంచైనా పోటీ :ఆదాల ప్రభాకర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వివిధ ప్రచార మాధ్యమాలలో, సామాజిక మాధ్యమాలలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిపార్టీమారుతున్నారుఅనేఅసత్య వార్తలపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఓ స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు. బుధవారం నెల్లూరులోని తన కార్యాలయంలో మీడియాతో ఎంపీ ఆదాల మాట్లాడారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ వైస్సార్సీపీని వీడేదిలేదని, నా ప్రయాణం వైసీపీతోనే కొనసాగుతుందని, నెల్లూరు రూరల్ నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. తాను నెల్లూరు రూరల్ ఇన్చార్జ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఒక నూతన డ్రామాకు నాంది పలికి తనపై అసత్య ప్రచారాలను ట్రోల్ చేయడం మొదలుపెట్టారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తాను ఇప్పటికే అనేకసార్లు పార్టీ మార్పుపై జరుగుతున్న అసత్య ప్రచారాలను ఖండించడం జరిగిందని, మళ్లీ కూడా చెబుతున్నాను అటువంటి అసత్య ట్రోలింగ్ ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆదాల పేర్కొన్నారు.

విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ

తాను ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాగుంట శ్రీనివాసరెడ్డిలను కలిసిన మాట వాస్తవమేనని, వారిని పార్టీ వీడవద్దని చెప్పిన మాట కూడా వాస్తవమేనని అయితే నిర్ణయం వారికే వదిలిపెట్టామన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాత్రం ఎటువంటి సమాధానం లేదు. కానీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాత్రం తనకు సీటు ఇస్తే ఉంటానని లేనప్పుడు ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని సమాధానం చెప్పడం జరిగిన మాటవాస్తవ మేనని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. అయితే మీరు ఎమ్మెల్యే గాన లేక పార్లమెంటుకు పోటీ చేస్తారా అని విలేకరులు అడుగగా దానికి ప్రభాకర్ రెడ్డి స్పందిస్తూ తమ పార్టీ అధినాయకులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలసి ఆయన నిర్ణయం మేరకు ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగానే పోటీ చేస్తానని ఇందులో ఎటువంటి అనుమానాలు, సందేహాలు అవసరం లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఒకరిపై అసత్య ప్రచారం చేసేముందు కొంచెం విజ్ఞతతో ఆలోచించడం మంచిదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

04

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణసమితి నెల్లూరు నగర శాఖ జెఏసీ చైర్మన్ చైర్మన్ కన్వీనర్ చిలకా రామకృష్ణా రెడ్డి, దేగల మార్కండేయులు అద్వర్యంలో నగరం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్ని పాఠశాలలో ఉద్యోగ ఉపాధ్యాయులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి వారి వారి విధులు నిర్వహించి భోజన విరామ సమయంలో నెల్లూరు రూరల్ తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ మన్నేపల్లి పెంచల రావు జిల్లా జేఏసీ కన్వీనర్ నాయుడు వెంకటస్వామి,ఏ పీ ఎన్ జి జి ఓస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి బందరుపల్లివెంకటేశ్వర్లు,అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఈ కరుణమ్మ,కృష్ణ కుమార్,సంయుక్త కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య,ఈదురు విజయ కుమార్,ఎన్ గిరిదర్, రాజేంద్ర ప్రసాద్ నెల్లూరు నగర కార్యవర్గ సభ్యులు సురేష్, రహమత్, షంషుద్దీన్, చెంచయ్య, మస్తానయ్య, ఇరిగేషన్ నాయకులు సతీష్, రంగాధరబాబు పెద్దసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపు గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-జలదంకి: కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఈ నెల 16 న దేశావ్యాప్తంగా నిర్వహించనున్న గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని ఏపి రైతు సంఘం నెల్లూరు జిల్లా ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు, ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు దమ్ము దర్గాబాబు కోరారు. మండల కేంద్రమైన జలదంకి లోని సురే చంచు రెడ్డి భవన్‌లో బుధవారం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం హయంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఫ్లూర్తిగా ప్రైవేట్ పరం చేశారని, కార్మికులు పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ల్ తీసుకురావటం జరిగిందని, దీని వలన కార్మికులు కట్టు బానిసలుగా మార్చబడుతున్నారని పేర్కోన్నారు. స్వామినాధన్ సిపారసుల మేరకు అన్ని పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించి ధరలు అమలు అయ్యేటట్లు పార్లమెంటులో చట్టం చేయాలని, అహార భద్రత బిల్లు వేంటనే అమలు చేయాలని, వ్యవసాయ పంపు సెట్లకు గృహాలకు స్మార్ట్ విద్యుత్ మీటర్ల బిగింపు ప్రక్రియను వేంటనే ఆపాలనీ, ఉపాధి హామి పధకం నిధులు తగ్గించి ఈపధకాన్నీ నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలని అన్నారు. రైతు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను క్షులీలుగా మార్చే చర్యలకు కేంద్రం పూనుకుందన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే బంద్ కు జలదంకి మండలంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమనికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరి మాలాద్రి,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావి మాల్యాద్రి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆంటోని బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధమవుతున్న టిడిపి యువత

విశాలాంధ్ర -మనుబోలు: తిరుపతి పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో మనుబోలు మండలంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలకు టిడిపి యువత సిద్ధమవుతోంది. గ్రామ గ్రామాన ఇంటింటా టిడిపి ప్రవేశపెట్టిన పథకాలను వివరించేందుకు సిద్ధమవుతోంది .అధికార వైసిపి పార్టీని ధీటుగా ఢీకొనేందుకుపార్టీ యంత్రాంగం ఇప్పటి నుండే ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తోంది. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు ఇంటింటా వివరించేందుకు తెలుగు యువత సిద్ధమవుతోంది. మూడవసారి ఎలాగైనా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గెలిపించాలని కసితో తెలుగు తమ్ముళ్లు ముందుకు సాగేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా టిడిపి పట్టు ఉన్న గ్రామాల్లో మరింత పట్టు సాధించేందుకు చర్యలు చేపట్టనున్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో టిడిపి పట్టు నిలుపుకునేందుకు పక్క వ్యూహం తో ఉన్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే మనుబోలు లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ తెలుగుదేశం నాయకులు గడపగడపకు తిరుగుతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పెద్ద ఎత్తున మెజార్టీ సాధించిన గ్రామాల్లో కూడా తెలుగు యువత పట్టుకు రచించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మండల కేంద్రమైన మనుబోలు, బద్దివోలు, బెల్టు వీరంపల్లి బెల్టు లో సత్తా చాటేందుకు తెలుగు తమ్ముళ్లు ఉవ్విళ్లూరుతున్నారు. ఇప్పటికే మండలంలో బలమైన కేడర్ తో అధికార వైసిపి తగ్గేదే లేదు అంటున్న నేపథ్యంలో తెలుగు తమ్ముళ్లు జోష్లో ఉన్న వైసీపీని ఎదురుకోవడం సాధ్యమేనా అంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా పార్టీ బలోపేతానికి పటిష్టతకు సోమిరెడ్డి విజయానికి ఇప్పటినుండే తెలుగు యువత పచ్చిపాల ఆధ్వర్యంలో సిద్ధం కావడం శుభపరిణామని చెప్పవచ్చు .ఇరు పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేసుకుంటూ సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇరు పార్టీలు తమ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ప్రజల్లోకి దూసుకు వెళ్తున్నారు .ఏది ఏమైనా సర్వేపల్లి లో మరో రసవత్తర పోరుకు ఇరు పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఓటర్లు ఈసారి ఎవరు వైపు మొగ్గు చూపుతారో చూడాల్సి ఉంది.

అమ్మ ఒడి, జగనన్న కాలనీలు, టిడ్కో గృహాలు ఎన్నో పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

అవుట్ పోస్టు, మహిళా మార్ట్, అంగన్వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలతో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చక్కటి పాలన అందించారన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టారని కొనియాడారు. రాష్ట్ర చరిత్రలో ఎవరు చేయని విధంగా లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఈ ఇళ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టలేదు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధైర్యంగా మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే ఓటు వేయండి అని చెప్పడం జరిగిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడాలని ఆయనను ఆశీర్వదించాలని మంత్రి కాకాణి కోరారు. ఇచ్చిన హామీలన్నీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారన్నారు. అదేవిధంగా మంత్రి ఆదిమూలపు సురేష్ గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసి ఇప్పుడు మున్సిపల్ శాఖ మంత్రిగా సమర్థవంతంగా పనిచేశారన్నారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద ,మధ్య తరగతి ప్రజల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ముఖ్య మంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టు కుని అన్ని హామీలు నెరవేర్చారన్నారు. గత 6 నెలలలో నియోజక వర్గంలో 150 కోట్ల తో రోడ్ల నిర్మాణం చేపట్టార న్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,టిడ్కో చైర్మన్ జె. ప్రసన్న కుమార్,ఎండి చిట్టూరి శ్రీధర్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిప్యూటీ మేయర్ ఎండి ఖలీల్ అహ్మద్, అడిషనల్ కమిషనర్ శర్మద, ఇన్చార్జి డి ఆర్ ఓ బాపు రెడ్డి టిడ్కోఎస్సీ జాన్ సైమన్, ఈఈ శాస్త్రి, పలు పురుఅధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నేరాలు,ఘోరాల అదుపునకు కృషి చేయండి : ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర రెడ్డినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో చోటు చేసుకున్న, పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రజలతో సామరస్యంగా, సఖ్యతతో చట్టంపై గౌరవం పెంపొందేటట్లు మెలగండి. రహదారి ప్రమాదాలునియంత్రించాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ విధులనుపెంచాలని,మహిళలు,చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని ఎన్నికల నియమ నిబంధనల తప్పక పాటించండి.పోలీస్ అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా ఎలాంటి అలసత్వం లేకుండా ఎన్నికల విధులు నిర్వర్తించాలి. అత్యుత్సాహం ప్రదర్శిస్తే శాఖా పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలక్షన్ కోడ్ ఉన్నంత వరకు భద్రపరచాలి.నాన్ బెయిలబుల్ వారెంట్లను సమర్థవంతంగా అమలు చేసి నేరస్తులను కట్టడి చేయాలి. నేర నియంత్రణ విషయంలో సమిష్టి కృషి, సమన్వయంతో పనిచేయాలని అధికారులకుసూచించారు. గత నెలలో అసాంఘిక కార్యకలాపాలైన పేకాట,కోడి పందాలు, నాటు సారా, డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ పై పెట్టిన కేసుల గురించి క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించినఎస్పీ.క్షేత్ర స్థాయిలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు, టోల్ ప్లాజాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. పోక్సో కేసుల్లో పోలీసు అధికారులు దర్యాప్తు, సాక్ష్యాలు సేకరణ, సాంకేతిక నైపుణ్యం, ప్రాసిక్యూషను విచారణపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, కేసులను నిరంతర పర్యవేక్షించి, సమీక్షించి ముద్దాయిలకు శిక్షపడుటలో క్రియాశీలక పాత్ర పోషించాలి. సైబర్ క్రైమ్స్ వలన జరిగే నేరాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి. ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్), లీగల్ అడ్వైజర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పిహెచ్‌సివి తనిఖీ చేసిన జిల్లా అధికారి



విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని గండి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఫ్యామిలీ నోడల్ ప్రోగ్రామ్ అధికారి వైద్యులు దయాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం ఆరోగ్య కార్యకర్తలతో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయ రికార్డులు పరిశీలించారు. మందుల స్టోర్ రూమును డెలివరీ గదులను ఆయన తనిఖీ చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివ కల్పన, వెంకటసుబ్బయ్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు సీఎం కృషి : కాకాణి

విశాలాంధ్ర-ముత్తుకూరు :రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి – రైతులకు, యువతకు మేలు చేకూరేలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితెలిపారు. బుధవారం మండలంలోని వంట పాలెం, దొరువుల పాలెం పంచాయితీలలో రెండు పరిశ్రమలను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పంటపాలెం గ్రామంలో 650 కోట్ల ఖర్చుతో నిర్మించిన అన్నా ఓలియో ఎడిబుల్ ఆయిల్ ప్రాసెసింగ్ యూనిట్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి వినూత్న ఆలోచనతో ఆంధ్ర రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు ప్రధాన కారణం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశాలని మంత్రి పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన కమిటీ సమావేశంలో 5765 కోట్లకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకొని,ఇప్పటికే 3921 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 75శాతం ప్రగతి సాధించినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామిక కీర్తన పరిశ్రమ స్థాపనకు అవసరమైనటువంటి సదుపాయాల ను ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తున్నారన్నారు.అనంతరం దొరువుల పాలెం పంచాయతీ పడమటి నాగుల దొరువు ఏర్పాటుచేసిన గోకుల్ ఆగ్రో ఇండస్ట్రీస్ పరిశ్రమ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకుల్ పరిశ్రమ ఆగ్రోకు సంబంధించి మెటీరియల్ తయారు చేస్తుందన్నారు. కృష్ణపట్నం పోర్టును దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి అంకితం ఇచ్చారు అన్నారు. పో ర్టు అభివృద్ధి చెందడంతో ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి ప్రారంభమైందని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంతాస్ ఎంతో అనుకూలంగా ఉన్నాయన్నారు. దీంతో పోర్ట్ అనుబంధంగా చిల్లకూరు మండలంలో కూడా అనేక పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ చెన్నైకి తరలిపోతోందంటూ ఈ ప్రాంత వారికి ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయి అన్న ప్రతిపక్షాల విమర్శలను ఆయన కొట్టిపారేశారు. కంటైనర్ షిప్ 1000 కంటైనర్లతో వస్తుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు అవుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర క్యాబినెట్, శాసనసభ ఆమోదించిన ప్రైవేటు పరిశ్రమలలో స్థానికులకు 75% ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సుధాకర్, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, వర్చువల్ విధానంలో ఐఎఫ్ఎస్సి సెక్రటరీ చిరంజీవి, ఫుడ్ ప్రాసెసింగ్ సిఇఒ శ్రీధర్, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రసాద్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణు వర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, నాయకులు దు వ్వూరు విశ్వమోహన్ రెడ్డి, మార్ సుధాకర్ రెడ్డి,పోలిరెడ్డి చిన్నపరెడ్డి, నెల్లూరు శివప్రసాద్, తేజ రెడ్డి, విక్రమ్ రెడ్డి, సర్పంచ్ ఆలపాక సీనయ్య, సునందమ్మ, ఎంపీటీసీ సభ్యులు విజయకుమార్ రెడ్డి, నవీద్ భాష, వెంకటేశ్వర్లు,కంపెనీల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించండి :మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని సినిమా హాల్ సెంటర్ అరుంధతి పాలెం ఇందిరానగర్ కాలనీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొని గడపగడపకు తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల బ్రోచర్లను పంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల ముఖాముఖిగా కలిసి మాట్లాడారు. ఇవే సంక్షేమ పథకాలు రాష్ట్రంలో కొనసాగాలంటే మరో మారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమం చేపట్టిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం అని కొనియాడారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత అభినయ రెడ్డి మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి ఆ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ గాజుల తాజుద్దీన్ వైయస్సార్ సిపి నాయకులు దస్తగిరి అహ్మద్ ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతి టింకర్ బాబు అశోక్ పెంచలయ్య మండల కో ఆప్షన్ నెంబర్ సుభాని సలీం సర్పంచులు గౌస్ మహుద్దీన్ కల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి తిరుపతిరెడ్డి సచివాలయ కన్వీనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్న ప్రసాద వితరణ భవనానికి విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు, కనిగిరి రోడ్‌లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామిగుడి వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనానికి దివి.కొండయ్య చౌదరి మనవడు దివి.ప్రణీత్ చౌదరి, దివి. రవి శేఖర్, రమణమ్మ అన్నప్రసాద వితరణ భవన నిర్మాణం కొరకు రూ. 100,116 అందించారు. ఈకార్యక్రమంలో కే. ఎస్.వెంకటేశ్వర్లు (గురుస్వామి) ఇస్కాల. వెంకట నరసింహ, నల్లబోతుల.మురళి, మాదాలవెంకటేశ్వర్లు, కాటా.చెంచురామయ్య, దాసరి.శ్రీనివాసులు, ఉన్నం.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను నిరాశకు గురిచేసిన 11వ పీఆర్సి

– కావలి జేఏసీ చైర్మన్ ఎస్ శివకుమార్

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు కావలి జేఏసీ చైర్మన్ ఎస్ శివ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో జేఏసీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ శివ కుమార్ మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరంలో ఉద్యోగులు తీవ్రముగా నష్టపోయినారన్నారు. కావున 12వ పిఆర్సి జేఏసీ నాయకులు ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురావడంతో 12వ పిఆర్సి కమిటీ నియమించారన్నారు. నియమింపబడి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కమిషన్ అతిగతి లేకుండా పోయిందన్నారు. ఈ చర్యలకు ఉద్యోగులు విసికి వేసారి ఉద్యమ కార్యాచరణకు దిగటం జరిగిందన్నారు. ఉద్యోగులకు ఐఆర్ 30 శాతం ఇవ్వాలని, పెండింగ్‌లోని జిపిఎఫ్, ఏపీ జిఎల్ ఐ, సరెండర్ లీవ్ లను వెంటనే విడుదల చేయాలని, డిఏ బకాయిలు, పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని, అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరించాలన్నారు. సిపిఎస్ వెంటనే రద్దుపరిచి ఓపిఎస్ ను అమలు చేయాలని, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఔట్సోర్సింగ్ లో పనిచేసే ఉద్యోగులకు రైస్ కార్డ్, ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మధుసూదన్ రావు, ఫ్యాప్టో మధు, పంచాయతీ రాజ్ కావలి తాలూకా అధ్యక్షులు పి ఎస్ఆర్ కె దీక్షితులు, రెవిన్యూ డిపార్ట్మెంట్ కావలి ప్రతినిధి బ్రహ్మయ్య, పెన్షన్స్ అధ్యక్షులు రమణయ్య, కార్యదర్శి డివి రాజు, మహిళా విభాగం నుండి ప్రమీల, రాణి సుహాసిని, మెర్సీ, సుప్రియ , గ్రామ సచివాలయం ప్రతినిధి పి వరప్రసాద్ పాల్గొన్నారు.

జోయాలుక్కాస్ రెండవ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : జోయాలుక్కాస్ రెండవ షోరూంను ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ జోయ్ ఆలుక్కాస్, నగర మేయర్ స్రవంతి జయవర్ధన్, సినీ హీరోయిన్ మిన్రాలు నెల్లూరు నగరంలోని గోమతి నగర్‌లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జోయ్ ఆలుక్కాస్ మాట్లాడుతూ జోయాలుక్కాస్, వరల్డ్ ఫేవరెట్ జ్యువెలర్ తమ గ్రూప్ భారీ విస్తరణలోభాగంగా రెండవ షోరూంను ప్రారంభించామని, కొత్త జ్యూవెలరీ షోరూం డిజైన్‌లో ప్రేక్షకుల కోసం సరికొత్త అంతర్జాతీయ ప్రమాణాలను, దిగ్గజ ఆభరణాలను తెచ్చిందని, సాటిలేని కస్టమర్ సేవలు అందించడానికి బీమా, బైబాక్ హామీలు వంటి ఎన్నో ఆడ్ - ఆన్స్ గ్రూప్ ఏ షోరూంస్‌లో నైనా షాపింగ్ చేసినప్పుడు లభించేలా జోయాలుక్కాస్ గ్రూప్ కట్టుబడి ఉందన్నారు. అలాగే నెల్లూరు మాకు ఎంతో విజయవంతమైన ప్రదేశం, మా షోరూం ఈ పట్టణంలోని జ్యూవెలరీ ప్రేమికుల్లో దిగ్గజ హోదాను ఆనందిస్తోందన్నారు.పెరుగుతున్న సంపన్నులకు ప్రపంచ స్థాయికి చెందిన జ్యూవెలరీ కోసం సేవలు అందించడానికి మేము ఇప్పుడు రెండవ షోరూం ప్రారంభించామని తెలిపారు.



ప్రపంచంలో ఉన్న ఉత్తమైన జ్యువెలరీ షోరూంలకు సమానంగా లేదా మెరుగ్గా ఉండే పరిసరాలతో జ్యూవెలరీ షాపింగ్‌ను ప్రేమించే వారి కోసం మర్చిపోలేని అనుభవం కలిగించడానికి ఎంతో కృషి చేస్తున్నారు. ప్రారంభ ఆఫర్‌గా మజూరీ ఛార్జీలు (వివి)పై మేము ఫ్లాట్ 50% తగ్గింపు అందిస్తున్నామని, ఈ సదుపాయాన్ని జ్యూవెలరీలపై లభ్యం, ఈ ఆఫర్ ఫిబ్రవరి 25వ తేదీ 2024వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన ఆకాష్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ఐఐటీ, జేఈఈ (మెయిన్) ఫేస్ 2024 ఫలితాలలో నెల్లూరు ఆకాష్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచినట్లు, ఆ ఇన్స్టిట్యూట్ యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అకాడమిక్ హెడ్ ఇంజనీరింగ్ హనుమాన్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్ టిఏ విడిదల చేసిన జే ఈఈ (మెయిన్) ఫేస్-1 2024 పరీక్ష ఫలితాలలో నెల్లూరు ఆకాష్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచారని తెలిపారు. క్యాంపస్ నుంచి జె.హర్షవర్ధన్ జాతీయ స్థాయిలో 99.82 శాతం సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. జి.ప్రతాప్ నాయుడు, 99.42, జె. లోకేష్ 99.24, విక్రమ్ రెడ్డి 97.29, దివ్యశ్రీ 97.18 మరియు సాయి జ్యోతిర్మయి 97.05 శాతం ను జాతీయ స్థాయిలో సాధించారని తెలిపారు. ఓకే క్యాంపస్ నుండి 95 శాతంకు పైగా 13 మంది విద్యార్థులు, 90 శాతంకు పైగా 17 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఆకాశ సంస్థ యజమాన్యం మరియు అధ్యాపకులు అభినందించినట్లు తెలిపారు. అకడమిక్ హెడ్ మెడికల్ అనిల్, బ్రాంచ్ హెడ్ రాజశేఖర్, అధ్యాపక బృందం, అడ్మిన్ యాసిన్, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.

స్పాస్టిక్సెంటర్లో రానాప్రమోద్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ.ఆర్.సి.ఎస్-ఎం.ఎస్.ఆర్. స్పాస్టిక్ సెంటర్లో చైర్మన్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎం.ఎల్.సి., కుమారుడు పర్వతరెడ్డి రానా ప్రమోద్ రెడ్డి27వజన్మదినవేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు పౌష్టికాహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సతీమణి పి.ప్రవీణ, ఐ.ఆర్.సి.ఎస్ ఎంసి మెంబర్ దాసరి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ పి. మస్తానయ్య, స్పాస్టిక్స్ సెంటర్ కొ-కన్వీనర్ఎన్.బలరామయ్య నాయుడు,ప్రిన్సిపాల్,పిగురునాధరావు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా వైసీపీ జిల్లా బాధ్యతలు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికే..?

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లాలో మారుతున్న రాజకీయ సమీక రణాలలో భాగంగా ఇప్పటివరకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు బాధ్యత నిర్వహిస్తూండిన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీకి దూరం కావడంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలను ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అప్పగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. ఇందులో భాగంగానే సోమవారం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి తనకార్యాల యానికి పిలిపించుకొని అన్ని విషయాలు దీర్ఘంగా చర్చించి జిల్లాలో మారు తున్న రాజకీయ పరిణామాలుదృష్ట్యా జిల్లా అధ్యక్షపదవిని చేపట్టిరానున్న టువంటి ఎన్నికలలో నెల్లూరు జిల్లాలో పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలని సూచించినట్లు తెలియ వచ్చింది ఒకటి రెండు రోజులలో అధికారికంగా ప్రకటన వెలువడుతున్నట్లు సమాచారం.

చంద్రబాబును కలిసిన కావ్య క్రిష్ణారెడ్డి, మాలేపాటి సోదరులు

- కావ్య గెలుపు బాధ్యత తీసుకుంటానన్న మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గ ఇంచార్జి కావ్య క్రిష్ణారెడ్డి, కావలి తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని మంగళగిరి లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఇంచార్జి బాధ్యతలు చేపట్టిన క్రిష్ణారెడ్డి ని చంద్రబాబు అభినందించారు. నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని చంద్రబాబు తెలిపారు. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరవేస్తామని కావ్య క్రిష్ణారెడ్డి గెలుపు బాధ్యత తీసుకుంటానని మాలేపాటి సుబ్బానాయుడు చంద్రబాబుకు హామీ ఇచ్చారు. అత్యధిక మెజార్టీతో కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపిస్తామని కావలి నియోజకవర్గాన్ని కానుకగా అందజేస్తామని చంద్రబాబుకి హామీ ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి కావలిలో తెలుగుదేశం జెండా రెపరెపలాడించాలని చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు, మాలేపాటి భాను, తదితరులు పాల్గొన్నారు.

జంతువులను పశుపక్షాదులన్నిటిని ఆదరించాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పశుపక్షాదులన్నిటిని ప్రేమించి ఆదరించాలని నారాయణ డెంటల్ కాలేజ్ హెచ్ఓడి డాక్టర్ కన్నాన్ అన్నారు. బుధవారం టౌన్ హాల్ రీడింగ్ రూమ్ లో జరిగిన జంతు ప్రేమికుల సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో అన్ని రకాల జంతువులను పశువులను ఆరాధించే వ్యక్తిత్వం ఉన్నదని అన్నారు. వాటికోసం ప్రత్యేక పండగలు చేయడం మన ఆన వాయితీ అన్నారు. ప్రకృతి సమతుల్యం కోసం అన్ని రకాల జీవరాసులను ఆదరిం చాలని ఆయన పేర్కొన్నారు. ప్రేమికుల దినోత్సవం అంటే అన్నిటిని ప్రేమించి ఆరాధించాలన్నారు. జంతు సంక్షేమ దివాస్ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. మన ఇంట్లో మనము పెంపుడు జంతువులను ఎంత ప్రేమిస్తామో బయట వాటిని కూడా అదే విధంగా గౌరవించాలని ఆయన కోరారు. ప్రభుత్వంతోపాటు ప్రజలు స్వచ్ఛంద సంస్థలు కూడా పశు పక్షుల సంరక్షణ కోసం కృషి చేయా లని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫర్ అనిమల్స్ అధ్య క్షురాలు ఉమాదేవి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వరరావు, జయప్రకాష్, అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి లత, అసిస్టెంట్ డైరెక్టర్ చైతన్య కిషోర్, వెంకటలక్ష్మి, వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశుపక్ష ప్రేమికులను ఘనంగ్గా సత్కరించారు.

వైసిపి బలోపేతానికి మండల నేతలతో మేడా సునీల్ రెడ్డి భేటి

విశాలాంధ్ర - రాపూరు : వైఎస్ఆర్ సిపి పార్టీ బలో పేతంకోసం రాపూరు లోని మండల నాయకులతో తిరుపతిజిల్లా వైసీపీ అధ్య క్షులు, వేంకటగిరి నియోజ కవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మేన్ మామ మేడా సునీల్ కుమార్ రెడ్డి రాపూరు పట్టణంలోని వైసిపి నాయకులను కలిసి వారి అరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ సిపిని బలోపేతం చేసి ఎంఎల్ ఏ గా నేదురుమల్లి రాంకు మార్ రెడ్డిని, వైఎస్ జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని సూచిం చారు.రాపూరు పట్టణ మాజీ వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షుడు గుండు రాఘ వయ్య,మాజీ కోఅప్షన్ సభ్యులు ఎం డి అల్తాఫ్ బెగ్ వారివారి నివాసాల్లో కలిసి రాపూరు పట్టణ వైయస్సార్ సిపి పార్టీ బలోపేతం కొరకు పలు విషయాలు గురించి చర్చించారు..ఈకార్యక్రమంలో రాపూరు మండల వైసిపి జేసిఎస్ ఇంచార్జ్ దందోలు నారాయణ రెడ్డి, తిరు పతి జిల్లా ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాద ర్ బాషా, రాపూర్ పట్టణ అధ్యక్షుడు మాద మాల పిచ్చిరెడ్డి,బొమ్మిరెడ్డి వేంకట రమణా రెడ్డి,పుట్టం రెడ్డి కృష్ణా ెండ్డి,రాపూరు బిట్టు వన్ సచివాలయకన్వీనర్ దమ్మాయి రమణయ్య, పాల్గొన్నారు.

సర్వేపల్లిలో కాకాణి కహానీలకు కాలం చెల్లింది : మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: వెంకటాచలం మండలం పూడిపర్తికి చెందిన12కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంపార్టీలోచేరికప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరించి ఆత్మీయ ఆహ్వానం పలికిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి టీడీపీలో చేరిన వారిలో ఆలపాక రఘురామ్, ముక్కు నరసింహ, కొక్కు శ్రీనివాసులు, వేణు, కనకా శ్రీనివాసులు, పట్రా లక్ష్మయ్య, నాశిన మస్తానయ్య, వెడిచర్ల ప్రీనివాసులు, రాగిపాటి కౌశిక్, జానా శ్రీహరి,ఇరగరాజు శైలమ్మ తదితరులుఎన్నికల షెడ్యూల్ విడుదలైతే మరింత ఊపందుకోనున్న చేరికలు. ఈకార్యక్రమంలో టీడీపీ వెంకటాచలం మండల అధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్, శరత్ నాయుడు,రాజేష్,గిద్దలూరు వెంకటేశ్వర్లు,మునిచంద్ర,నరసింహ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు ఆర్ఎంఎస్కు సెలెక్ట్ అయిన అజ్మల్ ఫహీమ్

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన రాష్ట్రీయ మిలిటరీ స్కూల్లో 9వ తరగతి ప్రవేశ పరీక్షల్లో నెల్లూరుకు చెందిన ఓ విద్యార్థి హాజరై సెలెక్ట్ కావడం విశేషం. నెల్లూరు గ్రామీణం కొత్తూరు లోని గురుస్థాన్ లో ప్రత్యేక శిక్షణ పొందిన షేక్. అజ్మల్ ఫహీ మ్ బెంగళూరులోని ఆర్.ఎం.ఎస్. కు ఎన్నిక య్యారు. సెట్ 2023 డిసెంబర్లో జరిగిన తొమ్మిదవ తరగతి ప్రవేశ పరీ క్షలకు ఈ విద్యార్థి గురుస్థాన్లో కోచింగ్ తీసుకున్నారు. భారతదేశంలో మొత్తం ఐదు రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు, బెల్గాం, సిమ్లాలోని చైల్, రాజస్థాన్లోని దోల్పూరు, అజ్మీర్ ఈ ఐదు చోట్ల మాత్రమే దేశవ్యాప్తంగా ఆర్ఎంఎస్ లు ఉన్నాయి. నెల్లూరు నుంచి ఈ విద్యార్థి సెలెక్ట్ కావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణం. నవోదయ, సైనిక్, రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ తదితర పోటీ పరీక్షలకు గురుస్తాన్ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు . ఇలాంటి పోటీ పరిక్షలలో విజయం సాధించి తమ భావి భవిష్యత్తుకు బంగా రు బాట వేసుకోవాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు గురుస్థాన్ సంస్థ కరస్పాం డెంట్ షేక్ మహమ్మద్ ఖాన్, ప్రిన్సిపల్ షేక్. బీబీజాన్ సంయుక్తంగా కోరారు. అజ్మల్ ఫహీమ్ ఆర్ఎంఎస్కు ఎంపిక పట్ల అభినందించారు.

ఉద్యోగ సమస్యలపై జేఏసి ఆందోళన

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల సమస్యల పై డిప్యూటీ తహసీల్దార్ సురేఖకు వినతి పత్రం అందజేశారు.రాపూరు తాలుకా జేఏసి చెర్మన్ తోట మల్లిఖార్జున తెలి య జేసారు.ఈ సందర్భంగా తోట తెలియజెస్తూ బుధవా రం రాష్ట్ర జేఏసీ నాయకుల పిలుపు మేరకు జిల్లా జేఏసి నాయకుల ఆదేశాలతో రాపూరు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సురేఖకు ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు తాలూకా జేఏసి ఉపాధ్యక్షులులక్ష్మణ్ రాజేంద్ర,మహిళా సంయుక్త కార్యదర్శి ఉదయిని, హరిబాబు, అంకయ్య, భాస్కర్ జేఏసీ నాయకులు బాలక్రిష్ణ రెడ్డి, భాస్కర్, లక్ష్మి తోట పెంచలయ్య వున్నారు.

నవాపేట ఎస్సి కాలనీలో పోలేరమ్మ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచా యతీలోని బిట్ 3 సచివాలయం పరిధిలోని నివాపేట ఎస్సి కాలనీలో వెలసి యున్న శ్రీ పోలర మ్మకు ప్రతి మంగళవారం కాలనిలోని స్థానికులు మంగళవారం, మం గళవారం ఒక్కొక్కకుటుంబం పోలేరమ్మకు ప్రత్యే క పూజలు ఉభయ కార్య క్రమాలు నిర్వహించారు. మంగళవారం పోలయ్య కుటుంబ సభ్యులు ఉభయదాతలుగా పోలేరమ్మకు ప్రత్యేక పూజలు ఉభయాలు నిర్వహించారు.

న్యూ హెచ్ఎంసి మినీ ట్రక్ యూనియన్ సమావేశం

విశాలాంధ్ర-మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలు రాజశేఖర్ రెడ్డి విగ్రహ ప్రాంగణంలో బుధ వారం న్యూహెచ్ఎంసి మినీ ట్రక్ యూనియన్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సమా వేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేట్ బోర్డ్ మెంబర్ నాగూర్ భాష మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా వ్యవస్థపై తీసుకొస్తున్న చీకటి చట్టాలతో పోరాటం చేసేందుకే ఈ యూనియన్ ఏర్పాటు చేశామని అన్నారు. రోడ్డుపై తమకు ఏ ప్రమాదం సంభవించిన రెండు రాష్ట్రాల్లోని 26 జిల్లాల్లో తమ యూనియన్ సభ్యులు అరగంట లోపు అక్కడ చేరుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. యూనియన్ ఏర్పాటుకు డ్రైవర్లు ఓనర్లు ఏకతాటి పైకి తీసుకొచ్చి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. డ్రైవర్ల పై ప్రభుత్వాలు 7 లక్షలు జరిమానా పదేళ్లు జైలు శిక్ష వంటి చట్టాలకు తమ యూనియన్ వ్యతిరేకంగా పనిచేస్తుందని అన్నారు. రోడ్డుపై డ్రైవర్లకు ఏమి జరుగునో ఆదుకునే నాథుడే లేడని ఆవే దన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు టౌన్ ప్రెసిడెంట్ కిష్టయ్య, జిల్లా కోశాధికారి కాజా మొహమ్మద్, స్థానిక యూనియన్ నాయకులు వలిపి శ్రీనివాసులు, జనార్ధన్ ,కోటి ,అమర తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందు కూరు,ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూ ద్దాం అనే నినాదంతో మానవ సేవే మాధవ సేవ అంటూ నిరంతరం పేదవారి అవసరాలను తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు పుట్టిన రోజు ఘనంగా జరిగింది. విజయనగరంలోని ప్రేమ వెలుగు అనాధ ఆశ్రమంలోని పిల్లలకు, మధిర ఆదరణ అనాధ వృద్ధాశ్రమంలో ఉన్నవారికి, గుంటూరు లోని డం పింగ్ యార్డ్ లో ఉన్న వారికి, గుంటూరు కె.బి.ఆర్ అనాధ ఆశ్రమంలోని పిల్లలకు నూతన వస్త్రాలు, ఆహారం పంపిణీ చేశారు. కందుకూరు పట్టణం కోవూరు రోడ్ లో ఉన్న స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాల లో పిల్లలకు సాయంత్రం అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరామసాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, వాసవి క్లబ్ లెజండ్స్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పెద్దఎత్తునదేవాలయాలను నిర్మిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తోటపల్లి గూడూరు మండలం పేడూరు గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 10లక్షలు టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజన కాలనీలలో ప్రజలు కోరుకున్న ఆలయాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. పేడూరు గిరిజనకాలనీలో ఎప్పటినుంచో చెన్నకేశవస్వామిఆలయాన్ని నిర్మించాలనిప్రజలు అడుగుతున్నారని నేటితో వారి చిరకాల కోరిక నెరవేరిందన్నారు. ఇందుకు సహకరించిన టీటీడీ మాజీ ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, స్థానిక ప్రజలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మౌలిక వసతులతో పాటు ప్రజలు కోరుకున్న దేవాలయాలను నిర్మించేందుకు మరింత కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన కాలనీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జీతెలుగులో! గదర్2 ఈ ఆదివారం



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తెలుగు ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ పొందిన ఛానళ్లలో ఒకటైన జీతెలుగుతన ప్రేక్షకులను అలరించేందుకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వి నియోగం చేసుకుంటోందివారం వారం సరికొత్తసినిమాలతో తెలుగుప్రేక్షకులను అలరిస్తున్న జీతెలుగు మరో బ్లాక్బస్టర్ హిట్ని ఈ ఆదివారం కానుకగాఅందించనుంది. 2023లో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గదర్2ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా తెలుగులో ప్రసారం చేయనుంది.ఫిబ్రవరి 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో! తెలుగు ప్రేక్షకులుఎంతగానో ఎదురు చూస్తున్న గదర్2 సినిమాను తెలుగువరల్డ్ టెలివిజన్, ప్రీమియరా ప్రసారంచేయనుంది మిస్సవకుండా వీక్షించండి.

వర్సిటీలో నాన్ టీచింగ్ స్టాఫ్ పదవీ విరమణ పెంపు

ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: యూనివర్సిటీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి ఉద్యోగ విరమణ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాల పెంచాలని కోరుతూ.. పలు మార్లు మంత్రి, ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకువెళ్లిన కారణంగా.. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకొని.. అందుకు సంబంధించిన జీవో ను నేడు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం జగన్కు,మంత్రులకు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డిధన్యవాదాలు తెలియజేశారు.

ట్రాక్టర్ బోల్తా.. వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణ శివారు ప్రాంతంలో ట్రాక్టర్ బోల్తా పడ్డ సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది స్థానిక ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి వివరాల మేరకు వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ పట్టణానికి చెందిన తుపాకుల గురవయ్య(45) దుత్తలూరు మండలం వెంకటమ్మ పేట గ్రామంలో గత కొద్ది రోజులుగా బేల్దారు పనులు చేసేందుకు వచ్చి నాడు మంగళవారం రాత్రి కొందరితో కలిసి ట్రాక్టర్లు ఉదయగిరికి వెళ్ళొస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లినట్లు తెలిపారు ఎంతసేపటికి గురువయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు దుత్తలూరు పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ ఇచ్చినారు బుధవారం ఉదయం పట్టణ శివారు ప్రాంతంలో డాక్టర్ ప్రమాదంలో తుపాకుల గురవయ్య మృతి చెందారని తెలిపారు మృతుడికి భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు మృతదేహానికి సామాజిక ఆరోగ్య కేంద్రంలో శివపరీక్షలు తరలించారు నిర్వహించి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు .

రైతాంగంపై సాగుతున్న నిర్బంధకాండను ఖండిచండి..రైతు కూలీ సంఘం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పంజాబ్, హర్యానా రైతాంగంపై మోడీ ప్రభుత్వం అమానుష నిర్బంధకాండను ఖండించండి! 16వ తేదీజరుగుతున్న అఖిల భారత గ్రామీణబందును,గ్రామగ్రామాన విజయవంతంచేయండి!!రైతాంగం పై సాగుతున్న నిర్బంధకాండనుఖండిచండి పంజాబ్, హర్యానా , ఉత్తర భారత రైతాంగం మరో సారి తమ పంట పొలాలను వదిలిపెట్టి వీధుల్లోకి రావలసి వచ్చింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కోసం, రైతు రుణాల మాఫి కోసం, ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలమైన తర్వాత,13వన ముందుగాప్రకటించిన విధంగా 'చలో ఢిల్లీ'కి రైతు సంఘాలు పిలుపు నిచ్చాయి.వేలాదిమంది రైతాంగం పంజాబ్ నుండిహర్యానా సరిహద్దు వద్దకు చేరుకోగానేహర్యానాలోనిబిజెపి ప్రభుత్వం,కేంద్రప్రభుత్వం సమన్వయంతో నిరాయుదులై, శాంతియుతంగా ఢిల్లీ చేరాలని బయలుదేరిన రైతాంగాన్ని అడ్డుకోవడానికి, అసలు ఢిల్లీ గడప తొక్కకుండా చేయడానికి, కాంక్రీట్ దిమ్మలు, ఇనపకంచెలతో, భారత- పాకిస్తాన్ సరిహద్దులను మూసేసిన విధంగా మూసివేసి ఉంచారు. హర్యానా సరిహద్దులకు చేరుకున్న రైతాంగంపై శంభూ వద్ద,కసునూరు వద్ద రెండు సరిహద్దు ప్రాంతాల్లో కేంద్రసాయుధబలగాలు, హర్యానారాష్ట్రపోలీసులు మోహరించుకొని రైతులపై దాడులు చేశారు. డ్రోన్ లు సహాయంతో రైతాంగం పై భాష్పవాయువు తూటాలువెదజల్లేరు.నీళ్ళట్యాంకులతో రైతులపై విరుచుకుపడ్డారు. దాదాపు 60 మంది రైతాంగం, విలేఖరులు ఈ అమానుష దాడుల్లో గాయాల పాలయ్యారు. ఈ విధంగా భారత దేశంలో ప్రజాస్వామ్యం ఏ విధంగా అమలవుతుందో పాలకులు నిరూపించారుసంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన 2021లో దాదాపు 18 నెలల పాటు రైతాంగం పోరాడి,700 మందిని ప్రాణత్యాగం చేసిన ఫలితంగా మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్టు మోడీ ప్రభుత్వం ప్రకటించింది. కానీ అదే సమయంలో పంటలన్నిటికీ కనీస మద్దత ధరలకు చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. నాటి ఆందోళనలో రైతులపై పెట్టిన అక్రమ కేసులనూ, ముఖ్యంగా లఖింపూరు కేరి వంటి చోట్ల రైతులపై కార్లను తోలిన బిజెపి నాయకుల దౌర్జన్యాలను వ్యతిరేకించినందుకు రైతులపై పెట్టిన కేసులను ఇంకా రద్దు చేయలేదు. పైపెచ్చు మూడు నల్ల చట్టాలను దొడ్డిదారిన మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఫలితంగా ఆందోళన అనంతరం కూడా రైతాంగం గిట్టుబాటు ధరలు లభించలేక రైతులు, కౌలు రైతులూ ఆత్మహత్యల బారిన పడుతూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆహార ఉత్పత్తి క్రమాన్ని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించడానికి, విదేశీ స్వదేశీ దళారీల పరం చేయడానికి చర్యలు తీసుకుంటూనే ఉంది. సెంట్రల్ వేర్హౌస్ గోడౌన్లను ఆదానీలకు అప్పగిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం వీధుల్లోకి రావడం తప్ప మరో మార్గం లేదు. ఈ క్రమంలో పొలాల్లో మట్టి పిసుక్కునే రైతు రోడ్డు ఎక్కకూడదని ,కడుపు మంటతో ఆక్రోశించకూడదని పాలకులు శాసిస్తున్నారు. స్వామినాథన్ కు 'భారతరత్న' అవార్డు ఇచ్చింది. ఎన్నికల ఓట్ల కోసం తప్ప- ఆ స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయడం కోసం కాదని, బిజెపి పాలకులు పంజాబ్ హర్యానా రైతులపై ఎత్తిన లాఠీలతో నిరూపించారు. రైతాంగంపై బిజెపి పాలకుల దారుణ దమనకాండను రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) తీవ్రంగా ఖండిస్తుంది. ప్రభుత్వ నిర్బంధ తీరును ఖండించమనీ, 16న బంద్ను, పారిశ్రామిక సమ్మే లను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి జి. సునీతకోరారు.

జెఇఇ మెయిన్స్ ఫేస్ - 1లో ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: జాతీయ స్థాయి అత్యున్నత పోటీ పరిక్షలైన జె.ఇ.ఇ. మెయిన్స్ పరీక్షలో నెల్లూరు అన్నమయ్య సర్కిల్ వద్ద గల ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అసాధారణ ఫలితాలను సాధించారు. ఎస్.వి. సంతోష్ కుమార్ యాదవ్ 99.838, ఎ.వి. నిఖిత్ బాబు 99.746, ఆర్. రాకేష్ కుమార్ 99.465, కె.అర్పితా సాజిత్ 99.436, పి.గీతేశ్వర్ 98.937, పి.అఖిల్ 98.54, సి.ఎచ్. వీర సాత్విక్ 98.43, ఎస్.కె.రీహన్ 98.01, పర్సంటైల్స్ ఘన ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా ఓవెల్ విద్యాసంస్థల ఛైర్మన్, ఓవెల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రంగి శెట్టి వేణు విద్యార్థులను సత్కరించారు. సబ్జెక్ట్ వారీగా మ్యాథ్స్ ల 99.80, ఫిజిక్స్ 99.88, కెమిస్ట్రి 99.79 మెత్తంగా 99.83 పర్సంటైల్ను సాధించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓవెల్ విద్యాసంస్థల సి.ఇ.ఒ. రంగి శెట్టి ప్రమీల, జి.ఎమ్. మహదేవన్, ఇ.డి. బాలు, డి.జి.ఎమ్. వాహెబ్, ఎ.జిఎమ్. గంగాధర్, వైస్. ప్రిన్సిపాల్ క్రిష్ణకుమార్ టీమ్ లీడర్స్ సుధీర్, రాము, పుల్లారావు, ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

నెల్లూరు అరసంలో మాతృభాషపై పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జగ్గయ్య పేట కు చెందిన అరసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రముఖ కవి సరికొండ నరసింహ రాజు రచించిన తాజా రచన తల్లడిల్లే తల్లివేరు పుస్తకం నెల్లూరు జిల్లా అరసం ఆవిష్కరణ చేశారు అంతర్జాతీయ కవి, అరసం నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు డా పెరుగు రామకృష్ణ, ఉపాధ్యక్షులు డా టేకుమళ్ళవెంకటప్పయ్యఆవిష్కరించారు.ఆంగ్ల భాష డబ్బుసంచి, అమ్మ భాష గర్భసంచి అంటూ తెలుగు భాషా నేపథ్యంలో గతంలో రాసి ప్రచురితమైన కవితలు మరికొన్ని తాజా కవితలు కలిపి తెలుగుతల్లి హృదయ సంఘర్షణ ఈకవిత్వంలో చెప్పినట్లు కవి రాజుఅన్నారు. పుస్తకం ఆవిష్కరించిన డా పెరుగురామకృష్ణ మాట్లాడుతూ నేటి సమాజం లో తెలుగు నేలపై నిత్యనిరాదరణకు గురయ్యే మాతృభాష విధ్వంసం, తెలుగు తల్లి విలాపం ఈ కవిత్వంలో ప్రతిబింబించాయన్నారు. జారిపోతున్న జాతి మూలం తెలుగు పట్ల యువత మమకారం పెంచుకోవాలన్నారు. భాషాభిమానులు తెలుగు పాఠకులు సాహిత్య వేత్తలు చదవవలసిన పుస్తకం అన్నారు. డా టేకుమళ్ళ వెంకటప్పయ్య అనాదిగా ఒక అక్షరం ఎన్ని లక్షల పదబంధాల కావ్యాల బతుకు బంధమయ్యిందో లాంటి మంచి వాక్యాల కవితల సమాహారం ఈ కవిత్వమన్నారు..సరికొండ బలమైన కవిత పంక్తులతో విలక్షణమైన శైలితో అవసరమైన వస్తువుతో ముందుకొచ్చారన్నారు. అనంతరం కవినిసత్కరించారు.

ఓటర్ల జాబితాను పరిశీలించిన తహసిల్దార్

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామంలో ఓటర్ల జాబితాను మనుబోలు తాహసిల్దార్ చిరంజీవి బుధవారం ఇంటింటా తిరిగి మృతి చెందిన ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకుని సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రేష్మ సోనీ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

చిత్రకారిణి అరుణను ఘనంగా సత్కరించిన నెరసం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : వాస్తవికకు దగ్గరగా ఉండే అరుదైన చిత్రాలు గీసే చిత్రకారుని అరుణను నెల్లూరు జిల్లా రచయితల సంగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తిరుపతిలో జరిగిన లైవ్ చిత్రాలు చూసి గీసే పోటీలలో ఆమె మంచి ప్రతిభ కనబరచడంతో, నెల్లూరు నగరంలో ఆమెను శాలువా కప్పి, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు ఏ.జయప్రకాష్ మాట్లాడుతూ సాంప్రదాయ చిత్రాలను వెలికి తీసే విధంగా అద్భుతంగా ఆమె చిత్రాలను గీస్తుందని అన్నారు. ఆమె నేటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుండడం గొప్ప విషయం అని కొనియాడారు. ముఖ్యంగా అడుగంటి పోతున్న సాంప్రదాయ చిత్రాలను వాస్తవికకు దగ్గర ఉండే అరుదైన బొమ్మలను గీయటంలో అరుణ ప్రసిద్ధిగాంచిందన్నారు. తిరుపతి ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నిర్వహించిన లైవ్ చిత్రాల పోటీల్లో అరుణ ప్రశంసలు పొందడం అభినందనీయమని తెలిపారు. నెల్లూరు నుంచి లైవ్ పోటీల్లో పాల్గొన్న ఏకైక చిత్రకారుని అరుణ అని తెలిపారు. సహజ చిత్రాలను ఆయిల్ పెయింటింగ్ తంజావూర్ పెయింటింగ్ చిత్రకళలో ఎన్ని రకాల అంశాలున్నాయో అన్నిట్లో కూడా అరుణ తన కళా నైపుణ్యం చూపెట్టిందని అన్నారు. 2012, 2016లో సోలో ఆర్ట్స్ ఎగ్జిబిషన్ నిర్వహించి వర్ధమాన చిత్రకారులకు సాంప్రదాయ చిత్రాలపై ఆసక్తిని పెంచేందుకు కృషి చేశారన్నారు. రచయిత్రిగా ఎన్నో రచనలు చేసి సమాజాన్ని మేల్కొల్పేందుకు కృషి చేశారని, ప్రముఖుల చిత్రాలను వేసి వాటిని వాటిని బహుమతులుగా అందజేయడం ఆమె కళా నైపుణ్యానికి నిదర్శనం అన్నారు. తిరుపతిలో లైవ్ లో ఆమె వేసిన చిత్రంలో ఆమె పుస్తకాన్ని ప్రదర్శించడం ఆమెలోని సాహిత్య అభిమానానికి ఒక మచ్చుతునకన్నారు. ఈ కార్యక్రమంలో భారతి , షేక్.నజ్మా తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు కోరారు. బుధ వారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు, కార్మిక విధానాలు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా చేపడుతున్న ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలి అన్నారు. కార్మిక చట్టాలను కార్పొరేట్ కు అనుకూలంగా మోడీ ప్రభుత్వం చేస్తుంది అన్నారు. రైతులకు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరకల్పించాలని, ప్రజా కార్మిక సంక్షేమ విధానాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యు సి జిల్లా కమిటీ సభ్యులు బూదూరు కృష్ణమోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకట రమణయ్య, ముజీబ్ భాష, తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటీ, ఆత్మకూరు రూరల్ . కావలి రూరల్, దుత్తలూరు, వింజమూరు, సీతారామపురం, కొండాపురం, కలిగిరి, దగదర్తి, అల్లూరు, విడవలూరు, కొడవలూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, ఇందుకూరుపేట, పొదలకూరు, కలువాయి, సైదాపురం, వెంకటాచలం, అనంతసాగరం, సంగం, ఎ.ఎస్.పేట, చేజర్ల,
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332